బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టులు

తుంగ బాలును అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

జంగయ్యను హాస్టల్ నుంచి తీసుకెళ్తున్న పోలీసులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 17: సచివాలయం వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలను బీఆర్ఎస్వీ నాయకులు చేస్తారని ముందస్తుగానే పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు. తార్నాకలోని తన ఇంటి నుంచి బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆల కుంట హరి, హస్టళ్ల నుంచి బీఆర్ఎస్వీ నాయకులు జంగయ్య, మిథున్ ప్రసాద్, నరేశ్ తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అరెస్టులు, జైలు జీవితాలు, దాడులు తమకు కొత్తకాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో అడుగడుగునా వీటిని ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. అప్పటి నయవంచన కాంగ్రెస్ ప్రభుత్వం నానా కష్టాలు పెట్టినా పోరాటంతో స్వరాష్ట్రం సాధించుకున్నామని చెప్పారు. పదేళ్లు తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిపిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పాలనలో మరణించిన తెలంగాణ బిడ్డల స్మరణకై అమరుల జ్యోతిని సైతం నిర్మించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనకు హృదయం వంటి సచివాలయాన్ని నిర్మించి, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలనుకుంటే, ఆ స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. కష్టపడి చీమలు నిర్మించుకున్న పుట్టలో పాములు దూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ పాలన ఉన్నదని మండిపడ్డారు. చలిచీమల చేతిలో పాములు అంతమయ్యాయనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. అజ్ఞానపు కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు చివరి క్షణం వరకు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

అవమానాన్ని నిరసిస్తూ..

అభిషేకం..

తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

గ్రేటర్ వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు

మల్లాపూర్ ఎలిఫెంటా సర్కిల్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు.. -(కాప్రా, సెప్టెంబర్ 17)

పీర్జాదిగూడ మేడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి

జగద్గిరిగుట్టలో తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే వివేకానంద, కార్పొరేటర్ జగన్, బీఆర్ఎస్ నేతలు వేణు యాదవ్, జైహింద్, అశోక్, పాపిరెడ్డి, మల్లేశ్ గౌడ్, విఠల్, బసవేశ్వర్ , దాసు తదితరులు.. (జగద్గిరిగుట్ట)

తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకుంటే ఎవరికైనా రాజకీయ సమాధి తప్పదని, తెలంగాణ తల్లి విగ్రహం పెట్టే స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టడం సిగ్గుమాలిన చర్య అని తెలంగాణ వాదులు, మేధావులు, బీఆర్ఎస్ నాయకులు భగ్గుమన్నారు. తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యను ఖండిస్తూ తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు మంగళవారం నగరంలోని పలు ప్రధాన చౌరస్తాల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు, చిత్రపటాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తెలంగాణ తల్లికి కేటాయించిన స్థానంలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లిని అవమానపరిచిన సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని తెలంగాణ మేధావులు, అభిమానులు పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్న వాళ్లెవ్వరైనా రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలంగాణ సమాజం హెచ్చరించింది.

తండ్రిని కాపాడబోయి.. కూతురు మృతి

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 17: తండ్రిని కాపాడబోయి టస్కర్ వాహనం టైర్ల కింద పడిన ఓ బాలిక తీవ్ర గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కథనం ప్రకారం.. కాచిగూడకు చెందిన మహేందర్ తన కుటుంబసభ్యులతో కలిసి కొంతకాలంగా ఎల్బీనగర్‌లోని సరస్వతి కాలనీలో ఉంటున్నాడు. అతడి కూతురు పూజిత (17) దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రగతి డిగ్రీ కాలేజీలో బీకాం మొదటి సంవత్సరం చదువుతోంది. గణేశ్ నవరాత్రుల సందర్భంగా ప్రతి ఏడాది కాచిగూడకు వచ్చి.. వినాయకుడిని ఏర్పాటు చేస్తుంటారు. ఈసారి కూడా ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాన్ని ఈ నెల 15వ తేదీన రాత్రి ట్యాంక్‌బండ్ హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు తరలించారు. హిమాయత్‌నగర్ వై జంక్షన్ వద్ద టస్కర్ వాహనంపై ఉన్న మహేందర్ కిందికి దిగే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు. ఈ ఘటనను అతడి కూతురు పూజిత గమనించి.. అతడిని కాపాడబోయే క్రమంలో టస్కర్ వాహనాన్ని డ్రైవర్ రమేశ్ ముందుకు కదిలించగా.. ఆమె ప్రమాదవశాత్తు వెనుక టైరు కింద పడి పోయింది. అక్కడే ఉన్న కొందరు గమనించి వెంటనే పక్కకు లాగారు. అప్పటికే ఆమె పొత్తికడపులో బలంగా టస్కర్ టైరు తాకడంతో చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. పూజిత మృతదేహానికి ఉస్మానియా దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి.. అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. నిర్లక్ష్యంగా వాహనం నడిపిన టస్కర్ డ్రైవర్ రమేశ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్సై వెంకటేశ్ తెలిపారు.

కలెక్టరేట్‌లో విశ్వకర్మ జయంతి



సిటీబ్యూరో, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ): కార్మికుల వృత్తి నైపుణ్యం పెంపొందించడంతో పాటు ఉపాధి కల్పించే ఆర్థిక చేయూత అందించడం కోసం పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని హైదరాబాద్ జిల్లా డీఆర్‌డీఓ వెంకటాచారి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని, బీసీ సంక్షేమ అధికారి జి.ఆశన్న, జిల్లా వయోజన విద్యాధికారి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ నియంత్రణపై సీసీఎంబీ అధ్యయనం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 17(నమస్తే తెలంగాణ): టీబీ నియంత్రణకు వినూత్న చికిత్స విధానాలు అవసరమని, జన్యు మార్పిడితో ట్యూబర్‌క్యూలోసిస్ బ్యాక్టీరియా మరింత శక్తివంతంగా మారుతుందని సీసీఎంబీ శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనల్లో తేలింది. టీబీ జన్యువులోని రెండు మ్యూటేషన్ల వలన బ్యాక్టీరియా స్వరూపమే మారిపోతుందని, ప్రస్తుతం ఉన్న చికిత్స విధానాల కంటే సమర్థవంతమైన నూతన పద్ధతులను అన్వేషించాల్సిన అవసరం ఏర్పడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. బ్యాక్టీరియాలోని ఏంజైమ్‌లను లక్ష్యంగా చేసుకుని చికిత్స విధానాలను రూపొందించాలని చెబుతున్నారు. పలు పరిశోధనా సంస్థలతో కలిసి సీసీఎంబీ చేస్తున్న అధ్యయనంలో కొత్త చికిత్స విధానాల అన్వేషణ కీలకంగా మారుతుందని వివరించారు. రోగ నిరోధక శక్తిని ఎదుర్కొనే క్రమంలో బ్యాక్టీరియాపై తీవ్ర ఒత్తిడి పడుతుందని, ఎంజైమ్‌లను నిలువరించేలా జీవ రసాయన క్రియలను మానవ శరీరంలో అభివృద్ధి చేయగలిగితే బ్యాక్టీరియా వేగంగా నిర్వీర్యం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఎల్-క్రిస్టైన్ అనే ఎంజైమ్‌లో జరిగే జీవ రసాయన చర్యలపై సీసీఎంబీ పరిశోధన చేస్తుండగా... టీబీ నియంత్రణకు ఇదొక సరికొత్త మార్గం కానున్నదని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

రక్త పరీక్షల యంత్రం ప్రారంభం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 17(నమస్తే తెలంగాణ): అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన రక్త పరీక్షల యంత్రం మైండ్ రే బీసీ 760ను ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆధునిక వైద్య విధానాలు అవసరమని, అందులో భాగంగానే పతంజలి ఆయుర్వేద ఆస్పత్రిలోని పెథాలజీ ల్యాబ్‌లో రక్త పరీక్షల యంత్రం మైండ్ రే బీసీ 760ను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. పతంజలి ఆయుర్వేద ఆస్పత్రిలో యోగా, ఆయుర్వేద, నాచురోపతి, పంచకర్మ, శత్ కర్మ వైద్య విధానాల ద్వారా వైద్య చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్డీ పెథాలజిస్ట్ డాక్టర్ ఎస్.రేణుక తదితరులు పాల్గొన్నారు.

జెన్ ఏఐతో బ్యాంక్ ఆఫ్ బరోడాలో సేవలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 17(నమస్తే తెలంగాణ): అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (జెన్ ఏఐ)ను బ్యాంక్ ఆఫ్ బరోడాలో వినియోగిస్తున్నామని బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ దేబదత్తా చాండ్ తెలిపారు. బ్యాంకు వినియోగదారులకు జెన్ ఏఐ ద్వారా మెరుగైన సేవలను అందించడమే కాకుండా ఉద్యోగులకు అనుకూలంగా ఉండేలా, జెన్ ఏఐతో రూపొందించిన కొత్త ఫీచర్ 'ఆది' వర్చువల్ రిలేషన్‌షిప్ మేనేజర్‌గా వ్యవహరిస్తుందని తెలిపారు. బ్యాంకు వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని ఆది చాట్‌బోట్ ద్వారా చాలా సులభంగా పొందవచ్చన్నారు. అదే విధంగా బ్యాంకు ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా జ్ఞాన్ సహాయ్ ఏఐను వాడుతున్నామని తెలిపారు.

ఐఐసీటీలో జాతీయ సదస్సు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 17(నమస్తే తెలంగాణ): ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో జాతీయ స్థాయి సదస్సు జరగనున్నది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ క్యాటలిస్ట్ అండ్ ఫైన్ కెమికల్స్ ఆధ్వర్యంలో క్యాటలిస్ట్ ఫర్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ సస్టెనబులిటీ అంశంపై నిర్వహించే ఈ సదస్సు సెప్టెంబర్ 20 వరకు జరగనున్నది. రెండు రోజుల సదస్సులో భాగంగా టెక్నికల్ సెషన్స్, చర్చా గోష్ఠి నిర్వహిస్తున్నామని ఐఐసీటీ వర్గాలు పేర్కొన్నాయి. జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ సదస్సుకు స్వదేశీ, విదేశీ కెమికల్ పరిశోధన సంస్థలకు చెందిన నిపుణులు హాజరు కానున్నారు.

స్వామి రామానంద తీర్థలో తెలంగాణ ఐక్యతా దినోత్సవం

బేగంపేట, సెప్టెంబర్ 17: బేగంపేట బ్రాహ్మణవాడిలోని శ్రీ స్వామి రామానంద తీర్థ మెమోరియల్ కమిటీ ప్రాంగణంలో 77వ తెలంగాణ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మంగళవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ క్రమంలో స్వాతంత్ర్య సమర యోధుడు కె.చంద్ర ప్రకాశ్‌ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్ రావు, సురభి సోలార్ రెన్యూవబుల్ ఎనర్జీ డైరెక్టర్ శేఖర్ మారం రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న నిజాం నవాబు హైదరాబాద్ రేడియో స్టేషన్ నుంచి ప్రసంగిస్తూ భారత యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం బేషరతుగా విలీనం అయ్యిందని పేర్కొన్నారు. అనంతరం, 1972లో స్వామిజీ శివైక్యం చెందారని ఆయన గుర్తుగా, అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీవీ నర్సింహారావు స్వామిజీ సంస్మరణార్థం స్వామి రామానంద తీర్థ మెమోరియల్ సంస్థను బేగంపేటలో స్థాపించారని తెలిపారు.

జెండాను ఎగురవేసిన ఎమ్మెల్సీ సురభి వాణీదేవి

ఎస్‌సీఆర్‌తో కెనరా బ్యాంకు ఒప్పందం

సిటీబ్యూరో, సెప్టెంబర్ 17(నమస్తే తెలంగాణ): దక్షిణ మధ్య రైల్వేతో కెనరా బ్యాంకు ఒప్పందం కుదుర్చుకున్నదని హైదరాబాద్ సర్కిల్ హెడ్, జనరల్ మేనేజర్ బి.చంద్రశేఖ తెలిపారు. కెనరా బ్యాంకు ఉద్యోగులకు అందిస్తున్న వివిధ సేవలను సమర్థవంతంగా అందించేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుంది. పే రోల్ అకౌంట్స్‌తో పాటు ప్రమాద బీమా, గ్రూపు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, లాకర్లలో 10 శాతం రాయితీ వంటి సేవలను దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగులకు వర్తింపజేస్తామన్నారు. ఎస్‌సీఆర్ ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ పి.కిశోర్ బాబు మాట్లాడుతూ, బ్యాంకు సేవలను రైల్వే ఉద్యోగులకు మెరుగ్గా అందించాలనే లక్ష్యంతో కెనరా బ్యాంకుతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో.. జెండా ఆవిష్కరణ

సిటీబ్యూరో, సెప్టెంబర్ 17(నమస్తే తెలంగాణ): ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ కార్యాలయంలో సీపీ అవినాశ్ మహంతి, అంబర్‌పేటలోని కార్ హెడ్ క్వార్టర్స్‌లో రాచకొండ పోలీస్ కమిషనర్ సీపీ సుధీర్‌బాబు, హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ కదిరవన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ అధికారులు ఆశప్ప, పెరికే యాదయ్య, కోటాజీ, ఇలియాజ్ అహ్మద్, అక్కేశ్వరరావు, సమాచార శాఖ అధికారి అబ్దుల్ కలీం తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్, డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధికా గుప్తా, డీఆర్వో హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆమ్రపాలి కాటతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు అపూర్వ్ చౌహాన్, హేమంత్ కేశవ్ పాటిల్, అడిషనల్ కమిషనర్లు యాదగిరి రావు, నళిని పద్మావతి, పంకజ, సరోజ, సీసీపీ కె. శ్రీనివాస్, అడిషనల్ సీసీపీ గంగాధర్, విజిలెన్స్ అదనపు ఎస్పీ శ్రీనివాస్, ఏసీపీ సుదర్శన్ , సీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పద్మజ , జాయింట్ కమిషనర్లు ఉమా ప్రకాశ్, మహేశ్ కులకర్ణి, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు, ఎస్ఈ రత్నాకర్ ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్‌కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర కులగణన చేపట్టకపోతే..

ఓయూ వేదికగా ఆమరణ నిరాహార దీక్ష: బారి అశోక్‌కుమార్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బారి అశోక్‌కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 17: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కులగణన చేపట్టి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఓయూ వేదికగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని చెప్పారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగానే బీసీలను అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. దీనికి తోడు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కారణంగా బీసీలే తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమగ్ర కులగణన చేపట్టి, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసి, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను పూర్తిగా అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఆర్ట్స్ కళాశాల వేదికగా ఆమరణ నిరాహార దీక్షలకు దిగుతామని, మరో తెలంగాణ ఉద్యమం వంటి ఉద్రిక్త పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీసీలను వంచించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై పోరుకు అన్ని ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీ నాయకులు నూకల మధుయాదవ్, పవన్‌వర్మ, ధరిస్సా, మహేశ్‌గౌడ్, శ్రీకాంత్, కిరణ్, నరేశ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి బారులు తీరిన గణనాథులు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ): నిమజ్జన కార్యక్రమం మంగళవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఊపందుకుంది. నగర పోలీసులు ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ విగ్రహాల నిమజ్జనంపై ఎక్కువగా దృష్టి సారించి, ఇతర విగ్రహాలను త్వరగా తీయాలంటూ ఒత్తిళ్లు చేశారు. అయినా కూడా మండపాల నిర్వాహకులు సాయంత్రం తరువాతే ఏర్పాట్లు చేస్తూ రాత్రి తమ నిమజ్జన కార్యక్రమాలు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి వరకు కూడా చార్మినార్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు విగ్రహాలు బారులు తీరాయి. సౌత్‌వెస్ట్ జోన్ పరిధిలో నుంచి వచ్చే వాహనాలు కూడా మోజంజాహి మార్కెట్ నుంచి ప్రధాన ర్యాలీలలో కలువడంతో ఆ ప్రాంతంలోనూ విగ్రహాలు బారులు తీరాయి. ఇలా అర్ధరాత్రి వరకు కూడా భారీగా విగ్రహాలు బారులు తీరడంతో పోలీసులు అనుకున్నదొకటి.. అక్కడ జరిగింది మరొకటి అనే చర్చ జరుగుతోంది. కాగా, బుధవారం ఉదయం వరకు అన్ని విగ్రహాల వాహనాలను నెక్లెస్ రోడ్డు వైపు పంపించాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

సెల్‌ఫోన్ స్నాచింగ్‌లు.. ఈవ్‌టీజింగ్

రాత్రి రద్దీ ఎక్కువగా ఉండటంతో పిక్ పాకెటర్స్ కూడా జనాలలో కలిసిపోయారు. మధ్యాహ్నం వరకు ఖైరతాబాద్ వినాయకుడి విగ్రహం నిమజ్జనానికి లక్షలాది మంది తరలిరావడంతో అక్కడ కూడా పిక్‌పాకెటర్లు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. ఈవ్‌టీజర్లు కూడా మహిళలను వేధించడంతో పలువురు షీ టీమ్స్‌కు పట్టుబడ్డారు. అన్ని ప్రాంతాల్లో షీ టీమ్స్ నిఘా కొనసాగుతోంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085
NT-331742

కేరళ ఆయుర్వేద పంచకర్మ

★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624.
NT-331761

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618.
NT-333108

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-335055

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899.
NT-333101

BUSINESS OFFER

★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546.
NT-332644

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + భూశీ 13 క్షేత్రా 30 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377.
NT-336713

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715.
NT-331743

PLOT FOR SALE

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫాల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785.
NT-331727

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709.
NT-336708

★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764.
NT-331680

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679.
NT-336719

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331